


# ఈకాలం
THE HONEST TELUGU DAILY




బుధవారం 04-03-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :124 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

## ప్రవాస భారతీయుల భద్రతపై
# ప్రధాని ఆరా!

● ఒమన్, కువైట్‌లో జరుగుతున్న దాడులపై ఆందోళన ● ఒమన్ సుల్తాన్, కువైట్ రాజుతో మాట్లాడిన మోడీ ● భారతీయుల భద్రతపై వారితో చర్చించినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడి ● గల్ఫ్ దేశాల మీద జరుగుతున్న దాడులపై ప్రధాని ఆందోళన ● చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలన్న విదేశాంగ శాఖ


ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై దాడులు జరగడంపై ప్రధాని నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్ సుల్తాన్ హైతామ్ బిన్ తారిక్, కువైట్ యువరాజు షేక్ సబాహ్ అల్ ఖలేద్ అల్‌హమాద్‌కు ప్రధాని ఫోన్ చేసి మాట్లాడారు. ప్రస్తుత పరిణామాలపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్, కువైట్‌లోని భారతీయుల భద్రతపై ఆరా తీశారు.



# కనువిందు చేసిన రెడ్ మూన్

● ఆకాశంలో కనిపించిన అద్భుతం
● భారత్‌తో సహా పలు ప్రాంతాలలో వీక్షించిన ప్రజలు

2026లో హోలీ పండగనాడు చంద్ర గ్రహణం నాడు ఆకాశంలో ఏర్పడిన రెడ్ మూన్ దేశ ప్రజలను కనువిందు చేసింది. గ్రహన కాలంలో భూమి నీడ దాదాపు 58 నిమిషాలపాటు చంద్రుడిపై పూర్తిగా పడటంతో చంద్రుడు ఎరుపు-నారింజ రంగులో . పశ్చిమ ఉత్తర అమెరికా, పసిఫిక్, తూర్పు ఆసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో సైతం స్పష్టంగా కనిపించింది.



## అత్యధిక విద్యుత్
# డిమాండ్‌ను నెరవేర్చాం

● కోతలు, అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా
● నిన్న ఒక్క రోజే 18,139 మెగావాట్లు వాడకం
● భవిష్యత్తు విద్యుత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నాం
● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



## 3 వారాల్లో ఎన్నిక ముగించండి

● ఈసీకి, కలెక్టర్లకు ధర్మాసనం ఆదేశం
● ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠంపై హైకోర్టు కీలక తీర్పు



## మే 11 నుంచి తెలంగాణలో జనాభా లెక్కలు

● మొదటి దశ కార్యకలాపాలకు సిద్ధం కావాలి ● మొట్టమొదటిసారిగా పూర్తి డిజిటల్ జనాభా లెక్కింపు ● దేశంలోనే ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవటం ఖాయం
● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు



## అల్లుడికి బ్రెయిన్ స్ట్రోక్.. దుబాయ్‌లోనే మంత్రి తుమ్మల

తన అల్లుడి ఆరోగ్య పరిస్థితి, యుద్ధ వాతావరణం నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత నెల 23 నుంచి దుబాయ్‌లో ఉంటున్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన అల్లుడు కల్యాణ్ శేఖర్‌కు అక్కడి ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఓ సదస్సులో పాల్గొనేందుకు గత నెల 22న దుబాయ్ వెళ్లిన కల్యాణ్.. అదే రోజు సాయంత్రం తిరుగు ప్రయాణం కోసం విమానాశ్రయానికి రాగా.. అక్కడ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. వెంటనే అక్కడి అధికారులు స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. సోమవారం దుబాయ్ ఆసుపత్రి వైద్యులు కల్యాణ్‌కు శస్త్రచికిత్స అవసరం లేదని, పునరావాస కేంద్రానికి తీసుకెళ్లాలని మంత్రికి సూచించారు. అల్లుడి ఆరోగ్య పరిస్థితికి తోడు ఈ నెల 6 వరకు భారత్‌కు విమానాలు రద్దు చేసినందున అప్పటి వరకు తాము హైదరాబాద్‌కు వచ్చే పరిస్థితి లేదని తుమ్మల సోమవారం 'ఈనాడు'కు



## మహిళా సంఘాలకు
# బీమా భరోసా

● ప్రమాద బీమా, లోన్ బీమా కింద ఇప్పటి వరకు రూ. 246 కోట్లు చెల్లింపు ● బీమా భరోసాతో ధైర్యంగా వ్యాపార విస్తరణలో ముందుకు వస్తున్న మహిళలు ● మంత్రి సీతక్క

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రమాద బీమా, లోన్ బీమా పథకాలు ఆర్థిక రక్షణ కవచంలా నిలుస్తున్నాయని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళల కుటుంబాలకు భరోసా కల్పించడం, వారి ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘం (ఎస్‌హెచ్‌జీ)లోని మహిళలు ఎవరైనా అనుకోని సందర్భంలో మరణిస్తే వారు తీసుకున్న రుణాన్ని చెల్లించేందుకు పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడేవని మంత్రి గుర్తుచేశారు.



## అర్హులందరికీ
# సంక్షేమ పథకాలు



● జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు ● కలెక్టర్లకు గ్రేడింగ్‌పై సర్కారు దృష్టి ● 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై కలెక్టర్లతో సీఎం సమావేశం ● 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' పై నిరంతరం సమీక్షిస్తానని సూచన

సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలన్నారు. మంగళవారం సచివాలయంలో కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'పై కలెక్టర్లకు సీఎం కీలక సూచనలు చేశారు.

## సముద్ర సరిహద్దులపై భారత్
# స్పెషల్ ఫోకస్



● ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం మధ్య సంచలన నిర్ణయం ● దేశ సముద్ర, వాయు రక్షణను బలోపేతం చేయడానికి ముందడుగు
● సుమారు రూ. 5,083 కోట్ల విలువైన రెండు ముఖ్యమైన రక్షణ ఒప్పందాలకు రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం

మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య భారత్ సంచలన నిర్ణయం తీసుకుంది. దేశ సముద్ర, వాయు రక్షణను బలోపేతం చేయడానికి ఒక కీలక ముందడుగు వేసింది.

## ప్రజలే కేంద్రంగా
# పాలన సాగించాలి

● ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలి ● సంక్షేమ పథకాల అమలులో అంకితభావం అవసరం ● అభివృద్ధి - సంక్షేమానికి సమతుల్యం పాటించాలి ● కొత్త కలెక్టర్లతో మంత్రి పొంగులేటి



ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు.

## మౌనమే భారత
# ప్రతిష్ఠను తగ్గిస్తోంది

● ఖమేనీ మృతిపై మోడీ మాట్లాడరెందుకు ● పశ్చిమాసియా ఉద్రిక్తతలపై రాహుల్ గాంధీ ఆందోళన

ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా సయ్యద్ అలీ ఖమేనీ హత్యపై కేంద్రం స్పందించాలని అన్నారు. ఈ విషయంలో మోడీ సర్కార్ మౌనం పాటించడం వల్ల ప్రపంచ వేదికపై భారత్‌కు ఉన్న గౌరవం తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



# గీత కార్మికులకు ఉపాధి లేకుంటే చేస్తున్న కొందరు వ్యక్తులు





రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలోని వరద వెల్లి ఆమ్లెట్ విలేజ్ అయినటువంటి రాజన్నపేట గ్రామ శివారులో రోడ్డు పక్కన గల ఈత చెట్లను ధ్వంసం చేసిన కొందరు అగంతకులు దీనిపై సంబంధిత ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని గీత కార్మికులు కోరుతున్నారు ఈత చెట్లను ధ్వంసం చేస్తూ గీత కార్మికుల ఉపాధి పైన దెబ్బ కొడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గీత కార్మికులు ఎక్సైజ్ శాఖను విజ్ఞప్తి చేస్తున్నారు తక్షణమే సంబంధిత అధికారులు విచారణ చేపట్టి ఈత చెట్లను ధ్వంసం చేసిన వ్యక్తులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# అలుగునూరులో రంగుల హోలీ సందడి

– ఐక్యతకు ప్రతీకగా వేడుకలు కార్పొరేటర్ కాల్వ మల్లేశం



కరీంనగర్ నగరంలోని అలుగునూర్ 8వ డివిజన్‌లో హోలీ పండుగను బి ఆర్ ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు కలిసి ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్పొరేటర్ కాల్వ మల్లేశం పాల్గొని ప్రజలతో కలిసి రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. డివిజన్ అంతటా హర్షాతిరేక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాల్వ మల్లేశం మాట్లాడుతూ, హోలీ పండుగ మనుషుల మధ్య ఉన్న భేదాలను తొలగించి సోదరభావాన్ని పెంపొందించే పండుగ అని తెలిపారు. ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని, అందరూ పరస్పర గౌరవంతో, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. వేడుకల్లో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ, హర్షాతిరేకంగా హోలీ సంబురాలను జరుపుకున్నారు.

# హోలీ సంబరాలు చేస్తున్న నవనాధపురం ప్రెస్ క్లబ్ సభ్యులు

– ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్..



నవనాతపురం ప్రెస్ క్లబ్ హోలీ సందర్భంగా చెడుపై మంచి విజయమే హోలీ పండుగ అని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, సిఏ ఈరవత్రి రాజశేఖర్ చెప్పారు. ఆర్మూర్ పట్టణంలో హోలీ పండుగ సందర్భంగా మంగళవారం జర్నలిస్టులు ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ కు రంగులు పూసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ అంటే రంగుల పండుగనే కాకుండా చెడుపై విజయం అనే అర్థం ఉందన్నారు. ఈ పండుగను అందరూ కలిసిమెలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు. హోలీలోని రంగుల మాదిరిగా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆయన కోరారు. ఫౌండేషన్ తరపున గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని రాబోయే రోజుల్లో సైతం కార్యక్రమాలు చేపడతామన్నారు. జర్నలిస్టు మిత్రులకు రాజశేఖర్ రంగులు పూసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సాత్ పుతే శ్రీనివాస్, శ్రావణ్, నరేందర్, గోజూరు మహిపాల్, బారడ్ గణేష్, మహేష్, తమ్మె వినోద్, వెంకటేశ్వర్లు, వినోద్, మ్యాక దినేష్, సామ సురేష్, గటడి అరుణ్, సాయి, అనిఫ్ ఫౌండేషన్ సభ్యులు రజని కిరాడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలకు హోలీ శుభాకాంక్షలు..**

ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలకు అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగను అందరూ కలిసిమెలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. ఈ పండుగను పేద, ధనిక అనే భేదం లేకుండా రంగుల మాదిరిగా కలిసిపోయి ఉల్లాసంగా జరుపుకోవాలన్నారు. అయ్యప్ప ఫౌండేషన్ తరపున రాబోయే రోజుల్లో మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు.

# భగత్‌నగర్‌లో అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు

– డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఆధ్వర్యంలో ఉత్సాహంగా వేడుకలు



భగత్‌నగర్‌లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ వేడుకల్లో డివిజన్ ప్రజలు భారీగా పాల్గొని ఉత్సాహంగా రంగులు చల్లుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా సునీల్ రావు కార్యాలయం ముందు హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. సంగీతం, నృత్యాలతో ప్రాంగణం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు మాట్లాడుతూ, హోలీ అనేది ఆనందం, ఐక్యతకు ప్రతీక. మన మధ్య ఉన్న విభేదాలను మరిచి అందరూ కలిసికట్టుగా జరుపుకునే పండుగ ఇది. రంగులు మన జీవితాల్లో సంతోషాన్ని, కొత్త ఆశలను నింపుతాయి. సమాజంలో సఖ్యత, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు హోలీ వంటి పండుగలు ఎంతో అవసరం అని తెలిపారు. అలాగే ప్రజలు హోలీ పండుగను సురక్షితంగా, బాధ్యతతో జరుపుకోవాలని, ఇతరులకు అసౌకర్యం కలగకుండా ఆనందాన్ని పంచుకోవాలని సూచించారు.

# హోలీ జరుపుకున్న జర్నలిస్టులు

– ఏసిపి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి లతో హోలీ సంబరాలు.

– ఫౌండేషన్ చైర్మన్లు ఈరవత్రి రాజశేఖర్, అయ్యప్ప శ్రీనివాస్ లకు రంగులు పూసిన జర్నలిస్టులు..

– ఆనందోత్సవాలతో హోలీ జరిపిన జర్నలిస్టులు..



ఆర్మూర్ పట్టణం నవనాథపురం ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టులు మంగళవారం ఆనందోత్సవాల మధ్య హోలీ పండుగను జరిపారు. జర్నలిస్టులు సాత్ పుతే శ్రీనివాస్, నరేందర్, శ్రావణ్, గోజూరు మహిపాల్, బారడ్ గణేష్, మహేష్, తమ్మి వినోద్, రాకేష్, వెంకటేశం గుప్తా, మ్యాక దినేష్, వినోద్, సామ సురేష్, గటడి అరుణ్, సాయి, అనిఫ్ లు ఒకరినొకరు రంగులు పూసుకొని హోలీ సంబరాలు జరిపారు. ఆర్మూర్ ఏసిపీ కార్యాలయానికి వెళ్లి ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఆలూరు రోడ్డు వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ కాట్ పల్లి వెంకటరెడ్డి వద్దకు వెళ్లి జర్నలిస్టులు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు చెప్పారు. ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ హౌసింగ్ బోర్డ్ వద్ద ఉండడంతో ఆయన వద్దకు వెళ్లి జర్నలిస్టులు రంగులు పూసి హోలీ సంబరాలు జరిపారు. మహాలక్ష్మి కాలనీ లో నివసిస్తున్న అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ వద్దకు వెళ్లి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్ కే కాంప్లెక్స్ వద్ద యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్ ను జర్నలిస్టులు కలిసి రంగులు పూసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ లు రాజశేఖర్, అయ్యప్ప శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్ మాట్లాడుతూ పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు హోలీ పండుగను ఆనందోత్సవాల మధ్య శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు రజనీష్ కిరాడ్, సాత్ పుతే గంగాధర్, రామ్ సింగ్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు గౌరవ వేతనం ఇవ్వాలి

వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు నిరంతరం అనేక రకాల సేవలు చేస్తున్నారని వారు ఎలాంటి వేతనం లేకుండా సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తున్నారని వారిని ప్రభుత్వం గుర్తించి తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా వార్డు సభ్యులు ఈ వేతనం సమస్యను కోరుతున్న ప్రభుత్వాలు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వార్డు సభ్యులకు న్యాయం చేయాలని గౌరవ వేతనం ఇవ్వాలని పేర్కొన్నారు.

# రిసెప్షన్ వేడుకల్లో విజయ్ దేవరకొండ భావోద్వేగ ప్రసంగం

– దేవరకొండ ఫౌండేషన్ ద్వారా స్కాలర్షిప్లు అందజేస్తానని హామీ



నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలం తుమ్మలపేట గ్రామంలో జరిగిన రిసెప్షన్ వేడుకల్లో సినీ నటుడు విజయ్ దేవరకొండ నూతన గృహప్రవేశం చేసి ఐదు వేల మందికి పైగా విందును ఏర్పాటు చేశారు. రిసెప్షన్ వేడుకల అనంతరం విజయ్ దేవరకొండ విద్యారంగానికి తన వంతు సహకారాన్ని ప్రకటించారు. తన తొలి పుట్టినరోజు జరుపుకున్న ఈ మట్టితో తనకు విడదీయలేని అనుబంధం ఉందని అదేవిధంగా తల్లిదండ్రుల కోరిక మేరకే ఇక్కడ ఇల్లు నిర్మించుకున్నానని ఆయన తెలిపారు. విద్యారంగంలో అందరూ ముందుండాలని అచ్చంపేట డివిజన్లోని 44 పాఠశాలల్లో చదువుతున్న 9, 10 తరగతుల విద్యార్థులకు ఈ ఏడాది నుంచి దేవరకొండ ఫౌండేషన్ ద్వారా స్కాలర్ షిప్పులు అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి పాఠశాలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఈ నగదు పురస్కారాలు అందజేస్తామని తెలిపారు అదేవిధంగా తమ్ముడు ఆనంద్ దేవరకొండ వివాహం కూడా ఇక్కడే జరిపిస్తానని తెలిపారు.

# నర్సంపేట డివిజన్ ప్రెస్ క్లబ్ కొత్త కమిటీ, గౌరవాధ్యక్షుడిగా మన్నెం వీరేందర్ రెడ్డి, అధ్యక్షునిగా ఈదుల కృష్ణ.



నర్సంపేట డివిజన్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు మన్నెం వీరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ఈదుల కృష్ణ, ఉపాధ్యక్షులుగా జూలూరి నరేష్, ప్రధాన కార్యదర్శిగా కేశరాజు సాయికుమార్, కోశాధికారిగా భూక్య వెంకన్న కార్యదర్శిగా ధూపటి సుమన్ సంయుక్త కార్యదర్శిగా ఆకుల రాజేందర్, కళ్యాణి, కార్యవర్గ సభ్యులుగా పాలడుగుల రవి, జరుపుల రాజేష్, ప్రవీణ్, మాదారపు శీను, మామిండ్ల వెంకటేష్,కూస సుదర్శన్, గూగులోత్ అమ్మ, నితీష్, ఎస్ కే జాఫర్ జన్న రవి, గూడపు అమరేందర్ ,రమేష్ లు ఏకాగ్రవంగా ఎన్నికయ్యారు.

## చంద్రగ్రహణం సందర్భంగా నియోజకవర్గంలోని ఆలయాల మూసివేత

**- రేపు ఉదయం నుండి యధావిధిగా ఆలయ దర్శనాలు ప్రారంభం**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అన్ని ఆలయాలు ఈరోజు ఏర్పడనున్న సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా గర్భగుడితోపాటు పలు ఆలయాలు తాత్కాలికంగా మూసి వేయడం జరిగింది. మంగళవారం మధ్యాహ్నం 3:21 గంటలకు ప్రారంభమయ్యే చంద్రగ్రహణం రాత్రి 7:52 గంటల వరకు కొనసాగనుంది. సాంప్రదాయ ఆచారాలను అనుసరిస్తూ చంద్రగ్రహణం ముగిసిన అనంతరం ఆలయాలను శుద్ధి చేసే కార్యక్రమాలు నిర్వహించి ఆ తర్వాతే భక్తులకు దర్శనానికి అనుమతించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు మరియు ఆలయ కమిటీ చైర్మన్ లు, కమిటీ సభ్యులు తెలిపారు. రేపు ఉదయం నుండి ఆలయాలు అన్ని యధావిధిగా దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు.

## పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు



మండలంలోని నూతనముగా ఎన్నికైన గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు 290 మందికి పరిపాలన పరంగా వారి భాధ్యతలు, నూతన పంచాయితీ రాజ్ చట్టం- 2018, గ్రామ పంచాయితీ పరిపాలన వ్యవహారాలు, అభివృద్ధి మొదలగు విషయముల పై అవగాహన కల్పించుటకు శిక్షణ కార్యక్రమములు మల్లారం గ్రామం, రైతు వేదిక నందు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే 5 రోజుల శిక్షణ కార్యక్రమము కు 1. ఆకినేపల్లి, 2.అల్లిపల్లి, 3.అంకంపాలెం, 4.ఆర్లపెంట, 5. బాలరాజుగూడెం 6.దమ్మపేట, 7.గండుగులపల్లి, 8.గణేష్ పాడు, 9.గున్నేపల్లి, 10.జగ్గారం పంచాయతీలకు చెందిన 92 మంది మార్చి 04 వ తేదీ నుండి 08 వ తేదీలలో పాల్గొనాలి అని, 1. జమేదార్ బంజర్, 2. కొమ్ముగూడెం, 3. లింగాలపల్లి, 4. మల్కారం, 5. మందలపల్లి, 6. మారప్పగూడెం, 7. మొద్దులగూడెం, 8. మొండివర్రె, 9. ముష్టిబండ, 10.నాచారం గ్రామ పంచాయతీలకు చెందిన 100 వార్డు సభ్యులు మార్చి 09 వ తేదీ నుండి 13 వ తేదీలలో పాల్గొనాలి అని, 1. నాగుపల్లి, 2. పార్కలగండి, 3. పట్వారిగూడెం, 4. పెద్దగొల్లగూడెం, 5. పూసుకుంట, 6. రాచూరుపల్లి-లచ్చాపురం, 7. సీతారాంపురం, 8. శ్రీరాంపురం, 9. తాటిసుబ్బన్నగూడెం, 10. తొట్టిపంపు, 11. వడ్లగూడెం గ్రామ పంచాయతీలకు చెందిన 98 వార్డు సభ్యులు ఏప్రిల్ 06 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరిగే శిక్షణ తరగతులలో పాల్గొనాలి అని, హాజరయ్యే వార్డు సభ్యులు రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ఆధార్ కార్డు కి అనుసంధానమైన మొబైల్ నెంబర్ ఉండాలి అని, గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమములో 5 రోజులు తప్పని సరిగా హాజరు అగుటకు పంచాయితీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలి అని దమ్మపేట మండల పరిషత్ అధికారి రవీందర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

21

## ఘనంగా నిర్వహించిన హోలీ సంబరాలు



జి జి ఫౌండేషన్ మరియు ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్న మిత్రబృందం అనంతరం జి జి ఫౌండేషన్ ప్రస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ కృత్రిమ రంగులను ఒకరినొకరు ఆత్మీయతతో మూసుకొని ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారని అదేవిధంగా ఆర్మూర్ పట్టణ ప్రజలకు హోలీ పండగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందనీ తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మంచిర్యాల కిషన్, సంతని గణేష్ ,శ్రీరామ్ శ్రీనివాస్, బొచ్కర్ వేణు, జీవి. అరవింద్, పోహర్ నాగేందర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో విషాదం: హోలీ సంబరాల్లో అపశ్రుతి..

## చెరువులో పడి బాలుడి మృతి



రంగుల పండుగ హోలీ ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. స్నేహితులతో కలిసి పండుగ జరుపుకుంటానని వెళ్లిన ఆ బాలుడు..తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో ఆర్మూర్ పట్టణ కేంద్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి.ఆర్మూర్ పట్టణానికి చెందిన బొగడమేది హర్షిత్(15) అనే బాలుడు హోలీ పండుగ సందర్భంగా తన స్నేహితులతో కలిసి రంగులు ఆడుకుంటానని తల్లిదండ్రులకు చెప్పి ఉత్సాహంగా ఇంటి నుండి బయటకు వెళ్లాడు.ఆడుకుంటున్న క్రమంలో స్థానిక గుండ్ల చెరువు వద్దకు చేరుకున్న హర్షిత్ ప్రమాదవశాత్తు కాలుజారి లోతైన నీటిలో పడిపోయాడు. గమనించే లోపే నీట మునిగి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందాడు.

మృతుడి తండ్రి నరేష్ ఒక ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు అందులో పెద్ద కుమారుడు హర్షిత్ మృతి చెందడంతో కుటుంబీకులు బోరుణ విలపిస్తున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు.రెస్క్యూ టీం సహాయంతో గాలింపు చేపట్టి మృతదేహాన్ని చెరువులో నుండి బయటకు తీయించారు.ఈ ప్రమాదానికి సంబంధించి ఎటువంటి అనుమానాలు లేవని,కేవలం కాలుజారి పడటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుడి తండ్రి భోజన్న స్పష్టం చేసినట్లు పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి చర్యలు చేపట్టారు.

## బీజేపీ కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ కి మేయర్ పరామర్శ



కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మంగళవారం రోజున హరీష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానికనాయకులు, కార్యకర్తలకు మేయర్ కోలగని శ్రీనివాస్ ఈ సందర్భంగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కేంచ శేఖర్, జిల్లా నాయకులు ఎర్రోళ్ల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి కొప్పుల హరిప్రసాద్, గొపు మునీదర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆదివాసీలపై అటవీశాఖ అధికారుల దాడులు తక్షణమే ఆపాలి..

**- ఆదివాసుల భూములు వారికే చెందాలి..**

**- బాధితులను పరామర్శించిన ఆధార్ పార్టీ అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్..**

ఆదివాసీలపై అటవీశాఖ అధికారుల దాడులను తక్షణమే ఆపాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం అశ్వారావుపేట మండలం ఉరుములబండ గ్రామంలో ఆదివాసి దళిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆదివాసీలు పలు పలు విషయాలను వెల్లడించారు. తాము గత 35 సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ ఇక్కడ జీవిస్తుంటే అటవిశాఖ అధికారులు దౌర్జన్యంగా మా పై దాడులు చేస్తున్నారని ఆయనకు తెలిపారు. దీనిపై స్పందించిన కేశవ గౌడ్ తక్షణమే ఆదివాసీల భూములను వారికి ఇవ్వాలని, అటవీ శాఖ అధికారులు ఇలా దాడులు చేయడం సరైనది కాదన్నారు. దాడుల్లో ఓ



యువకుడు తీవ్ర గాయాలై హాస్పటల్లో ఉన్నారని, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ప్రాణాలు తీసే విధంగా అటవిశాఖ అధికారులు వ్యవహరించటం సరైనది కాదన్నారు. తక్షణమే ఆదివాసీలపై దాడులు ఆపాలని, లేనీపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి. తాగారం రాంబాబు . కనితి సుబ్బారావు కనితే మల్లేష్ఆధార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంకి హాజరు అయి చిరంజీవులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ పార్టీ

**- జిల్లా నాయకులు సోయం వీరభద్రం**



అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం తాటిసుబ్బన్నగూడెం గ్రామం లో తాటి శ్రీకాంత్ దుర్గాదేవి దంపతుల కుమార్తేలు చి" యోగమృత, చి"సాయిదేవన్సిల పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంకి మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తో కలిసి చిరంజీవులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం .ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చేపా రాఘవయ్య,వుకే బుల్లిబాబు పాయం సూర్యం,మాడి ముత్యాలరావు,ప్రభాకర్,కీసరి మల్లికార్జునరావు,సోయం సత్యనారాయణ,సున్నం శ్రీను పలువురు పాల్గొన్నారు

## అరుదైన బ్లడ్ గ్రూప్ రక్తదాన ప్రాణదానం మరోసారి ప్రాణదాత గా గంజి వెంకట్



ప్రాణాలు కాపాడటం మాటల్లో కాదు చేతల్లో చూపించాలి అని మరోసారి నిరూపించారు సౌమ్యుడు సహాయస్వభావి గంజి వెంకట్ అత్యవసర హార్ట్ బైపాస్ శస్త్రచికిత్స కోసం అరుదైన ఏబీ నెగటివ్ రక్తం అవసరమని తెలిసిన వెంటనే 9 వ సారి రక్తదానం చేసి ఒక కుటుంబానికి ఆశాకిరణంగా నిలిచారు. వెంకట్ గత 16 సంవత్సరాలుగా నందిగామలో ఫోటోగ్రాఫర్‌గా సేవలందిస్తున్నారు వృత్తి ఒకటి మనసు మరొకటి ఎవరైనా సహాయం కోరితే ముందుండే వ్యక్తి ఆయన దూరం ఖర్చు సమయం ఏదీ ఆపలేదు స్వంత వ్యయంతో వెళ్లి రక్తదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు జగ్గయ్యపేటకు చెందిన గోవర్ధన అనే మహిళకు హార్ట్ బైపాస్ శస్త్రచికిత్స నిమిత్తం 6 ప్యాకెట్ల ఏబీ నెగటివ్ రక్తం అవసరమైంది. ఈ వారం మార్చి 2026న మంగళగిరిలోని హాస్పిటల్ లో శస్త్రచికిత్స జరగనుంది సమాచారం అందగానే వెంటనే స్పందించి రక్తదానం చేశారురక్తం పొందిన కుటుంబ సభ్యులు వెంకట్‌కు కృతజ్ఞతలు తెలిపారు వైద్యులు నందిగామ రక్తదాతల సంఘ సభ్యులు ఆయన సేవలను అభినందించారు వెంకట్ మాట్లాడుతూరక్తదానం అంటే జీవదానం ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడగలదు అందరూ ముందుకు రావాలి రక్తదానం చేసిన వారు ఆరోగ్యంగా ఉంటారు ఇది నా అనుభవం అని పిలుపునిచ్చారు

## జల్లి గ్రామంలో ఘనంగా హోలీ వేడుకలు



చెన్నారావుపేట మండల మాజీ ఎంపీపీ,నర్సంపేట నియోజకవర్గ నాయకులు కేతిడి వీరారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని జల్లి గ్రామంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాధావత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కో – ఆర్డినేటర్ మహమ్మద్ ఆసిఫ్, నాయకులు జక్క వెంకన్న, మెండె విజేందర్, జరుపుల ప్రవీణ్, జరుపుల విజయ్, బోడ కిషన్ , వల్లాజి మహేందర్, రాధారపు కృష్ణా, కుర్ర ప్రభాకర్,జరుపుల శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా జాతి బిడ్డ బాబు నాయక్ ప్రతిభ దేశానికే గర్వకారణం....

**- శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేసిన జిల్లా కలెక్టర్**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని జీవుల తండాకు చెందిన సభావాద్ బాబు నాయక్ క్రీడారంగంలో ప్రతిభ కనబరిచారు జాతీయస్థాయిలో వాల్ బ్యాట్మెంటన్ జట్టుకు బాబు నాయక్ ఎంపికాయి తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ తరపున రాణించి గోల్డ్ మెడల్ సాధించి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా బాబు నాయక్ ను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శాలువాతో సన్మానించి అదేవిధంగా పత్రాన్ని కూడా అందజేశారు. బాబు నాయక్ సాధించిన విజయం ఒక జిల్లాకే కాకుండా దేశానికి గర్వకారణం అని కలెక్టర్ కొనియాడారు. జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సంపాదించినందుకు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నల్లమల్ల ప్రాంతం నుండి ప్రపంచ స్థాయిలో ఆడడం గర్వంగా ఉందని గ్రామ యువకులు బాబు నాయక్ ను అభినందించారు.

# పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

దమ్మపేట మండలంలోని నూతనముగా ఎన్నికైన గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు 290 మందికి పరిపాలన పరంగా వారి భాధ్యతలు, నూతన పంచాయితీ రాజ్ చట్టం- 2018, గ్రామ పంచాయితీ పరిపాలన వ్యవహారాలు, అభివృద్ధి మొదలగు విషయముల పై అవగాహన కల్పించుటకు శిక్షణ కార్యక్రమములు మల్లారం గ్రామం, రైతు వేదిక నందు ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే 5 రోజుల శిక్షణ కార్యక్రమము కు 1. ఆకినేపల్లి, 2.అల్లిపల్లి, 3.అంకంపాలెం, 4.ఆర్లపెంట, 5. బాలరాజుగూడెం 6.దమ్మపేట, 7.గండుగులపల్లి, 8.గణేష్ పాడు, 9.గున్నేపల్లి, 10.జగ్గారం పంచాయతీలకు చెందిన 92 మంది మార్చి 04 వ తేదీ నుండి 08 వ తేదీలలో పాల్గొనాలి అని, 1. జమేదార్ బంజర్, 2. కొమ్ముగూడెం, 3. లింగాలపల్లి, 4. మల్కారం, 5. మందలపల్లి, 6. మారప్పగూడెం, 7. మొద్దులగూడెం, 8. మొండివర్రె, 9. ముష్టిబండ, 10.నాచారం గ్రామ పంచాయతీలకు చెందిన 100 వార్డు సభ్యులు మార్చి 09 వ తేదీ నుండి 13 వ తేదీలలో పాల్గొనాలి అని, 1. నాగుపల్లి, 2. పార్కలగండి, 3. పట్వారిగూడెం, 4. పెద్దగొల్లగూడెం, 5.



పూసుకుంట, 6. రాచూరుపల్లి- లచ్చాపురం, 7. సీతారాంపురం, 8. శ్రీరాంపురం, 9. తాటిసుబ్బన్నగూడెం, 10. తొట్టిపంపు, 11. వడ్లగూడెం గ్రామ పంచాయతీలకు చెందిన 98 వార్డు సభ్యులు ఏప్రిల్ 06 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరిగే శిక్షణ తరగతులలో పాల్గొనాలి అని, హాజరయ్యే వార్డు సభ్యులు రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ఆధార్ కార్డు కి అనుసంధానమైన మొబైల్ నెంబర్ ఉండాలి అని, గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమములో 5 రోజులు తప్పని సరిగా హాజరు అగుటకు పంచాయితీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలి అని దమ్మపేట మండల పరిషత్ అధికారి రవీందర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

6

# చంద్రగ్రహణం సందర్భంగా నియోజకవర్గంలోని ఆలయాల మూసివేత

**- రేపు ఉదయం నుండి యధావిధిగా ఆలయ దర్శనాలు ప్రారంభం**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అన్ని ఆలయాలు ఈరోజు ఏర్పడనున్న సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా గర్భగుడితోపాటు పలు ఆలయాలు తాత్కాలికంగా మూసి వేయడం జరిగింది. మంగళవారం మధ్యాహ్నం 3:21 గంటలకు ప్రారంభమయ్యే చంద్రగ్రహణం రాత్రి 7:52 గంటల వరకు కొనసాగనుంది. సాంప్రదాయ ఆచారాలను అనుసరిస్తూ చంద్రగ్రహణం ముగిసిన అనంతరం ఆలయాలను శుద్ధి చేసే కార్యక్రమాలు నిర్వహించి ఆ తర్వాతే భక్తులకు దర్శనానికి అనుమతించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు మరియు ఆలయ కమిటీ చైర్మన్ లు, కమిటీ సభ్యులు తెలిపారు. రేపు ఉదయం నుండి ఆలయాలు అన్ని యధావిధిగా దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు.

# దమ్మపేట మండల కేంద్రంలో ఘనంగా హోలీ

దమ్మపేటలో హోలీ వేడుకలు ఘనంగా ప్రజలు కుల మతాలకు అతీతంగా ఆనందంగా రంగులు చల్లుకున్నారు హోలీ సంబరాలు అంబరాన్ని తాకాయి చిన్న పెద్ద అంతా కూడా రంగులు చల్లుకుంటూ హోలీ జరుపుకున్నారు వీధుల్లో ఉల్లాస వాతావరణం నెలకొని చిన్నపిల్లలు నృత్యాలు చేశారు.హోలీ వసంత పండగ వసంతకాలం పంటల





సీజన్ ప్రారంభాన్ని సూచిస్తుంది హోలీ దహనం ద్వారా చెడును ఎదుర్కొని మంచే విజయం సాధిస్తుందని చూసి ఇస్తారు హిందూ పురాణాలలో ప్రహ్లాద భక్తికి అవమానం తెలిపిన హిరణ్యకశిపును అతని చెల్లి హోలికను ఉపయోగించి ప్రహ్లాదుని చంపేందుకు. ప్రయత్నించిన కథను కూడా హోలీ అని పెద్దలు గుర్తు చేస్తారు.

9...........

# ఘనంగా నిర్వహించిన హోలీ సంబరాలు



జి జి ఫౌండేషన్ మరియు ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్న మిత్రబృందం అనంతరం జి జి ఫౌండేషన్ ప్రస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ కృత్రిమ రంగులను ఒకరినొకరు ఆత్మీయతతో మూసుకొని ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారని అదేవిధంగా ఆర్మూర్ పట్టణ ప్రజలకు హోలీ పండగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందనీ తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మంచిర్యాల కిషన్, సంతని గణేష్ ,శ్రీరామ్ శ్రీనివాస్, బొచ్కర్ వేణు, జీవి. అరవింద్, పోహర్ నాగేందర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను పౌర సమాజం వ్యతిరేకించాలి!!

**- పిట్టల అర్జున్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు**



అమెరికా ప్రపంచంలోని సహజ వనరులు,ముడిచమురు నిల్వలుఎక్కడ వున్నా వాటిపై పెత్తనం కోసమే బరితెగించి సైనిక చర్యలు కు ఆదేశాలపై దిగతోందని దానిలో బాగమే ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దాడికి పూనుకున్నదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. మంగళవారం రామకృష్ణ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ అనేక యుద్ధాలను నివారించే తనకు శాంతి బహుమతి ఇవ్వలేదని అలిగిన ట్రంప్ నిజస్వరూపం ఇరాన్ అధినేత ఖమేని నీ అత్యంత కుట్రపూరితంగా హత్య చేయటంలోనూ వెనుజులా దేశ అధ్యక్షుడు మధురోను ఆయన భార్యను అమెరికాలో నిర్బంధించటం లో బహిర్గతం అయిందని అన్నారు. అమెరికా ప్రపంచ దేశాలపై బందిపోటు దొంగల్లాగా ఆయా దేశాల నాయకత్వాన్ని ప్రజలను చంపి ఆర్థిక వ్యవస్థలను ధ్వంసం చేస్తూ దేశాల లొంగదీసుకుంటుందని అన్నారు. ఇందులో భాగమే ఇరాన్ పై దాడికి తెగబడిందని అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను పౌర సమాజం వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు విజయలక్ష్మి సత్యవతి యశోద సత్యవేణి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ కి మేయర్ పరామర్శ



కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మంగళవారం రోజున హరీష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానికనాయకులు, కార్యకర్తలకు మేయర్ కోలగని శ్రీనివాస్ ఈ సందర్భంగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కేంచ శేఖర్, జిల్లా నాయకులు ఎర్రోళ్ల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి కొప్పుల హరిప్రసాద్, గొపు మునీదర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



ములకలపల్లి మండలం రేగులకుంట గ్రామంలో కూరం రాములు-దేవి దంపతుల కుమారుడు శివ రామకృష్ణ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందచేసిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు,ఈ కార్యక్రమంలో హైకోర్టు లాయర్ పెనుబల్లి రమేష్, మాజీ సర్పంచ్ లు వాడే నాగరాజు, బైటి రాజేష్, కాకా రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం,



దమ్మపేట మండలం తాటిసుబ్బ న్నగూడెం గ్రామంలో తాటి శ్రీకాంత్ దుర్గాదేవి దంపతుల కుమార్తేలు యోగమృత,సాయిదేవన్సిల పుష్పాలంకరణ వేడుక కార్యక్రమంకి మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు,తో కలిసి చిరంజీవులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం,ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చేపా రాఘవయ్య,వుకే బుల్లిబాబు పాయం సూర్యం,మాడి ముత్యాలరావు,ప్రభాకర్,కీసరి మల్లికార్జునరావు,సోయం సత్యనారాయణ,సున్నం శ్రీను పలువురు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ వేడుక లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,



అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం తాటిసుబ్బన్నగూడెం గ్రామంలో తాటి శ్రీకాంత్ - దుర్గాదేవి దంపతుల కుమార్తెల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు,ఈ కార్యక్రమంలో తాటి ప్రదీప్ చంద్ర ,మాజీ సర్పంచ్ తాటి అశోక్,దమ్మపేట మండల బి ఆర్ ఎస్ యువజన విభాగ అధ్యక్షులు మండవ సత్య, ములకలపల్లి మండల యువజన విభాగ అధ్యక్షులు తాటి ప్రవీణ్, తాటి నాగేంద్ర,గుండె శంకర్,రవి తదితరులు ఉన్నారు.

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



దమ్మపేటమండలం తాటిసుబ్బ న్నగూడెం గ్రామంలో తాటి శ్రీకాంత్ - దుర్గాదేవి దంపతుల కుమార్తెలు యోగమృత,సాయి దేవన్సీ పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన బూర్గంప హాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు,ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం,మాజీ సర్పంచ్ చేపా రాఘవయ్య,ఊకె బుల్లిబాబు,పాయం సూర్యం, మాడి ముత్యాలరావు,ప్రభాకర్, కీసరి మల్లికార్జునరావు,సోయం సత్యనారాయణ,సున్నం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



ఇల్లందు పట్టణంలో అటవీ ఉద్యోగి మడకం వీర్రాజు, పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని వీర్రాజు దంపతులను శాలువాతో సన్మానించి వారి శుభాకాంక్షలు తెలిపిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు,ఈ కార్యక్రమంలో మురహరి రాంబాబు,కాకా రామారావు, మేకల సతీష్,నూపా శ్రీరాములు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం బాధితునికి అండగా తెలుగుదేశం పార్టీ నాయకులు!!!



అశ్వరావుపేట మండలం కోయరంగాపురం గ్రామంలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన బాధితుడు అయిన కారం మల్లయ్య,కి అశ్వరావుపేట మండల తెలుగుదేశం పార్టీ తరపున నిత్యవసర సరుకులు వంట పాత్రలు ఇతర వస్తువులు అందచేసిన అశ్వరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కట్రం స్వామి దొర, అశ్వరావుపేట టిడిపి అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు,అంకుల్ వెంకటేశ్వరరావు, నాని, బ్రహ్మం తదితరులు ఉన్నారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149